# నాణ్యమైన విద్య విలువైన జీవితానికి పునాది



**అద్దంకి డిసెంబర్ 15(ఆంధ్రప్రభ):** మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం కెరియర్ గైడెన్స్ కు సమావేశాన్ని నిర్వహించి కెరియర్ గైడెన్స్ పై డప్పు తో ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హైదరాబాద్ లోని గోపాల్స్ సంస్థ సభ్యులు జై శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా కోర్సును ఎంచుకోవటమే గాక, అందులో పూర్తి స్థాయి పరిజ్ఞానాన్ని పొందడం ద్వారా మంచి కెరీర్ వైపు జీవితాన్ని మలుచుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం శివ కుమార్, రమేష్ లను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించి సన్మానించారు. అదేవిధంగా పాఠశాలలో ప్రతిభను కనబరిచిన పదవ తరగతి విద్యార్థులు అశోక్ బాబు, వైష్ణవి, విజయ్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి ఎస్ హెచ్ ప్రసాద్, చందలూరు నారాయణరావు, బండి నాగేశ్వరరావు, సి హెచ్ కృష్ణారావు, కె ఖాదర్ బాషా, సంధి రెడ్డి శ్యామల, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.